


దయచేసి రక్షణ కల్పించండి..

RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, బుధవారం 14-2 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 143 పేజీలు : 4 వెల : 5-00




## జేఈఈ మెయిన్-1 ఫలితాలు విడుదల..

### నలుగురు తెలంగాణ విద్యార్థులకు 100 పర్సంటైల్

## పార్లమెంటు ఎన్నికల కోసమే ఈ నాటకాలు

### నల్లగొండను నాశనం చేసిందే నువ్వు

### కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ధ్వజం

### పదేళ్లు ప్రాజెక్టులను పడావు పెట్టారు



**, హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త** నల్లగొండ జిల్లాను నాశనం చేసిందే కేసీఆర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'పదేళ్ల పాటు జిల్లాలోని ప్రాజెక్టులను పడావు పెట్టారు. కనీసం జిల్లా ప్రజల వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు తన ఏజెంట్లతో కృష్ణా ప్రాజెక్టుల వివాదాన్ని రగిలించి ఆ మంటల్లో చలి కాచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు..' అని ఆరోపించారు.

నల్లగొండ సభలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం ఒక ప్రకటనలో వెంకట్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల కోసమే కేసీఆర్ నాటకాలని, నాలుగు రోజుల్లో తన ఇంటికి కలవడానికి వచ్చేంత జనమే కేసీఆర్ మీటింగ్‌కు వచ్చి ఉంటారని ఎద్దేవా చేశారు.

పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడేటప్పుడు పరిణతితో మాట్లాడాలన్న విజ్ఞతను మరిచి కల్లు కాంపౌండ్ దగ్గర తాగుబోతు కంటే అ ధ్వాన్నంగా మాట్లాడు తున్నాడని విమర్శించా రు. పిచ్చికూతలు కూ స్తే చూస్తూ ఊరుకునేది లేదని, దెబ్బకు దెబ్బ ను ప్రజాస్వామ్య యు తంగా కొట్టి తీరతా మని హెచ్చరించారు.

## ప్రాజెక్టుల పేరుతో వేలకోట్లు

# ప్రజాధనం వృథా



తప్పు తేలితే తగిన శిక్ష!

మేడిగడ్డలో అసలేం జరిగిందో ప్రజలకు నిజాలు తెలియాలి అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

డ్యామ్ డిజైన్‌లో అనేక తప్పులున్నట్టు విజిలెన్స్ రిపోర్టులో తేలింది

ఒకట్రెండు రోజుల్లో శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై శ్వేతపత్రం

గోదావరి జలాలపైనా చర్చిస్తామని వెల్లడి

**హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త** మేడిగడ్డ బ్యారేజీ సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులపై అ ధ్యయనం జరిపి రూపొందించిన శ్వేతపత్రాన్ని ఒక ట్రెండు రోజుల్లో శాసనసభలో విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో అసలేం జరిగిందో ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మేడిగడ్డ విషయంలో తప్పు జరిగిందా? జరిగినట్టు తేలితే బాధ్యులెవరు? అనేది తేలుస్తామని.. వారికి తగిన శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు బయలుదేరే ముందు శాసనసభలో రేవంత్ ప్రసంగించారు. రాష్ట్ర తాగు, సాగునీటి అవసరాలకు కృష్ణా, గోదావరి జలాలే కీలకమని.. కృష్ణాజలాలపై ఇప్పటికే శాసనసభలో చర్చించామని, గోదావరి జలాలపై త్వరలో చర్చిస్తామని తెలిపారు. సభలో రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే..''తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు వైఎస్సార్ హయాంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికే వేల కోట్ల విలువైన పనులు కూడా జరిగాయి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైనింగ్ పేరిట ప్రాజెక్టుకు మార్పులు చేసి.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల అంటూ బ్యారేజీలను కట్టుకుంటూ పోయింది. రూ.38,500 కోట్ల వ్యయ అంచనాతో ప్రాణహిత- చేవెళ్లను రూపొందిస్తే.. కాళేశ్వరం పేరిట రూ.1.47 లక్షల కోట్లకు పెంచేశారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రూ.2.5 లక్షల కోట్లు అవుతుందా? ఇంకెంత అవుతుందోనన్న దానిపై స్పష్టత లేదు.పిట్టగూడులా కట్టారా? బాంబులతో పేల్చారా? మ్యాన్ మేడ్ వండర్ అంటూ కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. బ్యారేజీకి ఏం జరిగిందో చూసి, తెలంగాణ ప్రజలకు వివరించాలి.బస్సులో ప్రయాణించడానికి కష్టమైతే.. కేసీఆర్ కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్‌ను సిద్ధంగా ఉంచాం. అప్పటి మంత్రి ప్రశాంత్‌రెడ్డి అయితే.. ప్రతిపక్షాలే బ్యారేజీని బాంబులు పెట్టి పేల్చేశాయంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇవన్నీ చూడటానికే ప్రభుత్వం మేడిగడ్డ టూర్ ఏర్పాటు చేసింది" అని రేవంత్ చెప్పారు.

# ఎన్నికల వేళ

## ఏపీ ప్రభుత్వం హడావుడి

**అమరావతి:రవి జర్నలిస్ట్ వార్త** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం హడావుడిగా ఇచ్చింది దగా డీఎస్సీయేనని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు.తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 52వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తే.. ఆయనకు వారసుడిగా చెప్పుకొనే జగనన్న 6వేల పోస్టులతో వేసింది దగా డీఎస్సీ కాక మరేంటని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేసే వైకాపా నేతలకు, వాళ్లను మోసే సోషల్ మీడియాకు ఇదే నా సవాల్ అంటూ తొమ్మిది ప్రశ్నలు సంధించారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సామాజిక మాధ్యమాల వేదికగా సవాల్ విసిరారు. షర్మిల సంధించిన 9 ప్రశ్నలివే..

2019 ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 25 వేల టీచర్ పోస్టుల భర్తీ ఎక్కడ?

ఐదేళ్లు నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేశారు?

ఎన్నికలకు నెలన్నర ముందు 6 వేల పోస్టుల భర్తీ చేయడంలో ఆంతర్యమేంటి?

టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇస్తే అభ్యర్థులు దేనికి ప్రిపేర్ అవ్వాలి?

నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లో పరీక్షలు పెట్టడం దేశంలో ఎక్కడైనా ఉందా



? టెట్‌కి 20 రోజులు, తర్వాత డీఎస్సీ మధ్య కేవలం 6 రోజుల వ్యవధి మాత్రమేనా?

వైఎస్ హయాంలో 100 రోజుల గడువు ఇచ్చిన సంగతి వారసుడు జగన్‌కి గుర్తులేదా?

ఇచ్చిన సిలబస్ ప్రకారం ఒక్కో అభ్యర్థి 150 పుస్తకాలు చదవాలని మీకు తెలియదా రోజుకు 5 పుస్తకాలు చదవడం అభ్యర్థులకు సాధ్యపడే పనేనా ?

మానసిక ఒత్తిడికి గురిచేసి నిరుద్యోగులను పొట్టన పెట్టుకోవాలని కుట్ర చేస్తున్నారా ? ఇది కక్ష సాధింపు చర్య కాదా?నవ రత్నాలు, జాతి రత్నాలు అని చెప్పుకొనే జగనన్న, ఆయన చుట్టూ ఉండే మంత్రులందరూ ఈ 9 ప్రశ్నలకు దమ్ముంటే సమాధానం చెప్పాలి? అని షర్మిల సవాల్ విసిరారు.

# లేచిన తెలంగాణ..

## ఇది టైగర్ తెలంగాణ

**నల్లగొండ జర్నలిస్ట్ వార్త** ఇది మునుపటి యెడ్డి తెలంగాణ కాదు.. లేచిన తెలం గాణ.. ఇది టైగర్ తెలంగాణ.. ఒక ఆవాజ్ ఇస్తే లక్ష పిడికిళ్లు ఎత్తి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్న తెలంగాణ అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు.చలో నల్లగొండ సభలో కేసీఆర్ మాట్లాడారు. మీరు గెలిచింద్రు ఐదేండ్లు అధికారంలో ఉండండి.. మాకు అభ్యంతరం లేదు. సరే ప్రతిపక్షంలోకి వచ్చాం నాలుగు రోజులు ఆరాం తీసుకుందాం అనుకున్నా. కానీ ఏం జేసింద్రు.. నల్ల ముఖం పిల్లి పోయి సచ్చి పోయిన ఎలుకను పట్టిందట. గవర్న మెంట్ వచ్చుడు వచ్చుడే కృష్ణా నీళ్లను తీసుకుపోయి కేఆర్ఎంబీకి అప్పజెప్పింద్రు. కట్టమీద మీద మొత్తం రిజర్వ్ పోలీసులు ఉన్నారు. మంచినీళ్ల కోసం చిప్పపట్టుకుని అడుక్కోవాలి. శ్రీశైలం కరెంట్ ఉత్పత్తి చేయాలంటే అడుక్కోవాలి. మనకున్న అధికారాన్ని అప్పజెప్పింద్రు. నేను తొమ్మి దేండ్లు కాపాడిన దాన్ని.. నన్ను కూడా బెదిరించారు.. ఏ కేసీఆర్ నీ గవర్నమెంట్ తీసేస్తాం.. రాష్ట్రపతి పరిపాలన పెడుతాం అన్నరు. దమ్ముంటే పెట్టమని చూద్దామ న్నా.. కానీ అప్పజెప్పలేదు. నా మీద



కూడా ఒత్తిడి తెచ్చింద్రు. ఎప్పకప్పటిడు లెటర్లు రాసుకుంటూ పార్లమెంట్‌లో మన ఎంపీలు పోరాటం చేశారు. కానీ వీరు అప్పజెప్పింద్రు అని కేసీఆర్ తెలిపారు.

**అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలి..**

మొన్న మన ఎంపీలు కేంద్ర ఇరిగేషన్ మంత్రి వద్దకు పోయారు.. ఆ మంత్రిని కలిస్తే కేఆర్ఎంబీ ఎట్ల తీసుకుంటావు అని అడిగితే.. మీ గవర్నమెంట్ వచ్చి ఒప్పుకొని పోయిందని చెప్పారు. ఉన్నది ఉన్నట్లు కుండబద్దలు కొట్టింద్రు. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, ఇతర మంత్రులు గానీ ఇప్పటికైనా పిచ్చిన పనులు బంద్ చేసి, అఖిలపక్షాన్ని తీసుకొని ఢిల్లీకి పోవాలి. మాట్లాడాలి. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు టైం ఫ్రేమ్ పెట్టాలి. దశాబ్దాల నుంచి అన్యాయం జరిగింది కాబట్ట ఆరు నెలల్లోగా తేల్చాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలి. గొంగడి, చెప్పులు నావి కాదన్నట్టు.. నాకేం జిమ్మేదారి లేదనట్టు.. అధికారంలోకి వచ్చినం మళ్ల చూసుకుందాం ఐదేండ్ల నాటికి అనుకుంటే ఊరుకోరు. గర్జిస్తరు.. నిలదీస్తరు.. ఇది మునుపటి యెడ్డి తెలంగాణ కాదు.

లేచిన తెలంగాణ ఇది టైగర్ తెలంగాణ.. ఒక ఆవాజ్ ఇస్తే లక్ష పిడికిళ్లు ఎత్తి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్న తెలంగాణ అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

# క్వింటా మిర్చి రూ.40 వేలు.. ఎక్కడంటే..!




ఎండు మిర్చి ధర భారీగా పెరిగింది. క్వింటా రూ. 30 వేల నుంచి రూ.40 వేలు పలుకుతోంది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్?లో దేశీ రకం మిర్చి రికార్డు స్థాయి ధర సాధించింది.

ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రైతు పి.అలిపిరి పండించిన 44 బస్తాల దేశీ రకం మిర్చిని సోమవారం ఏనుమాముల మార్కెట్? కు తీసుకొచ్చారు. మిర్చీ నాణ్యత బాగుండడంతో వ్యాపారులు క్వింటాకు రూ.40 వేలు చెల్లించారు . ఇదే రకం మిర్చి గతేడాది మే నెల చివరలో రూ.95 వేలు పలికిన విషయం తెలిసిందే.

రెండు రోజుల క్రితం ఏపీలోని ఆదోని వ్యవసాయ మార్కెట్ లో కూడా మిర్చి రికార్డు ధరలు పలికింది. ఆదివారం మిర్చి గరిష్ఠంగా రూ.26,299 పలికింది. కనిష్ఠంగా రూ.5,500 గా ఉంది. మిర్చి ధర భారీగా ఉండడంతో మిర్చి పౌడర్ కూడా భారీగా ధర పలుకుతోంది. దీంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. మరో వైపు వెల్లుల్లి ధరలు కూడా భారీగా పెరిగాయి. ప్రస్తుతం వెల్లుల్లి రూ.400 నుంచి రూ.600 పలుకుతోంది.పావు కిలో వెల్లుల్లి రూ. 150 నుంచి రూ.200 పలుకుతోంది. దీంతో చాలా మంది వెల్లుల్లి కొనడమే మానేశారు. ప్రస్తుతం వెల్లుల్లి జీడిపప్పు ధరలతో పోటీ పడుతోంది. ప్రస్తుతం మార్కెట్లో కిలో జీడి పప్పు ధర రూ. 800 నుంచి 1000 మధ్య ఉంది. వెల్లుల్లి రూ. 600 గా ఉంది. అంటే.. జీడిపప్పు కంటే కేవలం రూ.200 తక్కువగా ఉంది. గత శనివారం నుంచి కొత్త వెల్లుల్లి మార్కెట్‌లోకి రావడంతోనే వీటి ధరలు ఆకాశాన్ని తాకుతోన్నాయి.మరోవైపు గతేడాది అక్టోబర్, నవంబర్ లో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. ఆ తర్వాత క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం హోల్ సేల్ లో కిలో ఉల్లి రూ. 15 నుంచి రూ.25 పలుకుతోంది. ఇక బియ్యం ధరల కూడా భారీగా పెరిగాయి. కిలో బియ్యం రూ. 50 నుంచి రూ.70 పలుకుతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ పేరిటి కిలో రూ.29 బియ్యం విక్రయిస్తోంది.

# రిలేషన్‌షిప్‌ను దెబ్బతీసే 7 అలవాట్లు..

### నెగిటివ్ ఎమోషన్స్‌కు సంకేతాలివే..



రిలేషన్‌షిప్‌లో ఇద్దరు వ్యక్తుల మధ్య అవగాహన అనేది చాలా ముఖ్యమైన విషయం. అన్ని విషయాలను ఓపెన్‌గా చర్చించుకుంటూ, సమస్యలకు ఇద్దరూ కలిసి పరిష్కారం కనుగొంటే..ఆ బంధం పరిపూర్ణంగా ముందుకు సాగుతుంది. అయితే ఆగ్రహం, ఆవేశం, కోపం, విచారం, నిరాశ వంటి ఫీలింగ్స్ రిలేషన్‌షిప్స్‌ను బాగా దెబ్బతీస్తాయి. ఈ ప్రతికూల భావోద్వేగాల (%=వంవత్ఎవత్%)తో ఉన్నప్పుడు ఇతరులతో బంధాన్ని, సాన్నిహిత్యాన్ని కోల్పోక తప్పదు.

ఒక రిలేషన్‌షిప్‌లో విచారం, ఆగ్రహంతో ఒక వ్యక్తి ఉంటే మరొక వ్యక్తితో వారు చిన్న విషయాలకే గొడవ పడతారు. కాలం గడిచే కొద్దీ దూరమవుతారు. లవర్స్ బ్రేకప్ చెప్పుకోవచ్చు లేదా దంపతులు విడాకులు తీసుకోవచ్చు. హిందుస్థాన్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం.. ఈ నెగిటివ్ ఫీలింగ్స్ గురించి వివరించారు థెరపిస్ట్ క్లారా కెర్నిగ్. రిలేషన్‌షిప్‌లో పార్ట్నర్‌పై నెగిటివ్ ఎమోషన్స్ ఉన్నాయని ఏడు అలవాట్లు స్పష్టంగా తెలియజేస్తాయని ఆమె తెలిపారు. అవేంటో చూద్దాం.

రిలేషన్‌షిప్‌లో ఆగ్రహావేశాలు ఉన్నవారు చూపించే ఏడు అలవాట్లు- మనస్సులో ఇతరులను విమర్శించడంరిలేషన్‌షిప్ పార్ట్నర్ చేసే ప్రతీ పనిలో లేదా చెప్పే ప్రతీ మాటలో తప్పులను వెతకడానికే ప్రయత్నిస్తారు. నిరంతరం జడ్జ్ చేసే మనస్తత్వం వారికి ఉంటుంది. విమర్శలను బహిరంగంగా వ్యక్తం చేయరు, కానీ దానిని లోలోపల ఉంచుకుంటారు.

# జేఈఈ మెయిన్-1 ఫలితాలు విడుదల..

## నలుగురు తెలంగాణ విద్యార్థులకు 100 పర్సంటైల్



న్యూఢిల్లీ: జేఈఈ మెయిన్ సెషన్-1పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీమంగళవారం ఉదయం విడుదల చేసింది. ఎన్‌టీఏ అధికార వెబ్‌సైట్ https://jeemain.nta.ac.inలో విద్యార్థులు తమ స్కోర్ కార్డును చూసుకోవచ్చు. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ, సెక్యూరిటీ పిన్ ద్వారా ఫలితాలు పొందవచ్చు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో పర్సంటైళ్లతో పాటు మొత్తం జేఈఈ మెయిన్ పర్సంటైల్ కూడా తెలుసుకోవచ్చు. ఇందులో తెలంగాణకు చెందిన విధిత్, సాయితేజ, అనూప్, దినేశ్ రెడ్డిలు 300లకు 300 మార్కులు సాధించి 100 పర్సంటైల్ పొందారు.

ఇప్పటికే ఈ పరీక్షకు సంబంధించిన తుది కీని ఎన్టీఏ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక సెషన్-2ను ఏప్రిల్ 4 నుంచి 15 మధ్య నిర్వహించనున్నది. దీనికి సంబంధించిన అప్లికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. వచ్చే నెల 2వ తేదీ అర్ధరాత్రి వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ చివరి విడత పూర్తయ్యాక

. రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి (రెండు సెషన్లు పరీక్ష రాసిన వాళ్లకు) తీసుకొని ర్యాంకును కేటాయిస్తారు.తొలి విడత పేపర్-1కు దేశవ్యాప్తంగా మొత్తం 12,21,615 మంది దరఖాస్తు చేసుకోగా.. 11,70,036 మంది విద్యార్థులు (95.8 శాతం) హాజరయ్యారు. ఎన్ఐటీల్లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (బీఆర్క్), బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ (బీప్లానింగ్) సీట్ల భర్తీకి జనవరి 24న నిర్వహించిన పేపర్-2 పరీక్షకు 74,002 మంది దరఖాస్తు చేసుకోగా.. 55,493 (75 శాతం) మంది హాజరయ్యారు.

# చెన్నై-హైదరాబాద్ మధ్య కొత్త రైల్వే ప్రాజెక్టు..

## ప్రయాణికుల సమయం, ధనం రెండూ ఆదా..



భారతీయ రైల్వే కొత్త పుంతలు తొక్కుతోంది. కొత్త రైల్వే ప్రాజెక్టులు, కొత్త లైన్ల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న ట్రాక్ల ఆధునికీకరణతో ప్రయాణికులకు మెరుగైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు కృషిచేస్తోంది.ఇదే క్రమంలో కేంద్ర మంత్రి వర్గం మరో కీలకమైన అంశానికి గత వారంలో ఆమోదం తెలిపింది. అదేంటంటే చెన్నై-హైదరాబాద్ మధ్య, చెన్నై-కోల్‌కతా మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడంలో సహాయపడే రెండు రైల్వే లైన్ల డబ్లింగ్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తద్వారా రైళ్లను ఈ మార్గంలో తీసుకొచ్చేందుకు అవకాశం ఏర్పడుతోంది.


**రూ. 32,500 కోట్ల వ్యయంతో ..**

ఆంధ్రాలోని గుంటూరు నుంచి బీబీనగర్ వరకు 239కిలోమీటర్ల మార్గాన్ని డబ్లింగ్ చేయడం వల్ల చెన్నై-హైదరాబాద్ మార్గంలో 76కిలోమీటర్ల దూరం తగ్గుతుందని.. అదే విధంగా కటక్-విజయనగరం మార్గంలో ప్రతిపాదిత మూడో లైన్ ఆలస్యాలను తగ్గించడంతో పాటు రైళ్లను ఆ మార్గంలో చేర్చుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గుంటూరు-బీబీ నగర్ మార్గాన్ని డబ్లింగ్ చేసేందుకు రూ. 3,238 కోట్ల వ్యయం అవుతుందని, చెన్నై-హైదరాబాద్‌ల మధ్య వందేభారత్ సర్వీసులతో సహా రైళ్లను నడపడానికి ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. ఈ మార్గంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు, గూడ్స్ రైళ్లకు చాలా అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు.ప్రస్తుతం, ఇది సింగిల్ లైన్ సెక్షన్ కావడంతో చాలా రద్దీగా ఉంది. బీబీ నగర్-గుంటూరు సెక్షన్‌లో చెన్నైకి వెళ్లే ఒక జత రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణ సమయాన్ని ఒక గంట వరకు తగ్గించేలా కొత్త ట్రాక్ నిర్మాణం జరుగుతుందని కేంద్ర మంత్రి చెప్పారు. చెన్నైకి వెళ్లే ప్యాసింజర్ రైళ్లు, ఒక రేక్‌కు గూడ్స్ ధర దాదాపు రూ. 3-5 లక్షలు తగ్గుతుంది. ఈ లైన్‌లో సిమెంట్ ఉత్పత్తులు, ఇతర వస్తువుల ఉత్పత్తికి అధిక సామర్థ్యం ఉన్నందున ట్రాఫిక్ డిమాండ్ పెరుగుతుందన్న అంశాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**కటక్-విజయనగరం మధ్య మూడో లైన్..**

అదేవిధంగా, కటక్-విజయనగరం మధ్య మూడో లైన్‌ను నిర్మించే రూ.5,000 కోట్ల ప్రాజెక్టుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. భద్రక్-విజయనగరం సెక్షన్‌లో నెరగుండి, బరంగ్ (22 కి.మీ), ఖుర్దా రోడ్-విజయనగరం (363 కి.మీ) మధ్య మూడో లైన్ నిర్మాణం జరగనుంది. ఇది తూర్పు-దక్షిణ ట్రంక్ మార్గం అయిన చెన్నై-కోల్‌కతా మార్గానికి ప్రయోజనం చేకూరుస్తుంది. వైజాగ్ నుంచి చెన్నై లైన్ కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక కూడా సిద్ధమవుతోందని మంత్రి వైష్ణవ్ చెప్పారు.

# అమెరికాలో ఫ్లూతో 15 వేలమంది మృతి!




అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో గల సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం, ఈ సీజన్‌లో ఇప్పటివరకు అమెరికాలో సుమారు రెండు లక్షల 50 వేల మంది ఫ్లూ కారణంగా ఆసుపత్రి పాలయ్యారు 15 వేల మరణాలు సంభవించాయి.ఫిబ్రవరిలో ఇన్‌ఫ్లుయెంజా బారినపడిన చిన్నారుల మరణాలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో మొత్తం 74 మంది చిన్నారులు ఇన్‌ఫ్లుయెంజాతో ఆసుపత్రిలో చేరారు. గడిచిన వారంలో 11 వేలకు పైగా భాధితులు ఆసుపత్రిలో చేరినట్లు పలు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇన్‌ఫ్లుఎంజా వైరస్ వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ఆరు నెలలలోపు చిన్నారులకు వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ వేయించాలని అధికారులు తెలిపారు

# వారికి ఎమ్మెల్సీ అయ్యే అర్హతలు ఉన్నయ్

### హైకోర్టులో కోదండరాం, అమీర్ అలీఖాన్ తరపు వాదనలు



హైదరాబాద్, వెలుగు : గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నియమితులయ్యేందుకు ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్‌కు అన్ని అర్హతలున్నాయని వారి తరఫు అడ్వకేట్ దేశాయ్ అవినాశ్ పేర్కొన్నారు.కేబినెట్ సిఫార్సులకు అనుగుణంగా వారి పేర్లను గవర్నర్ ఆమోదించారని చెప్పారు. గవర్నర్ కోటా కింద తమ ఎమ్మెల్సీ నామినేషన్లను తిరస్కరించడాన్ని బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణ సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సోమవారం హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్ కుమార్‌ల బెంచ్ విచారణ చేపట్టింది.

కోదండరాం, అమీర్ అలీఖాన్ తరపు లాయర్ అవినాశ్ వాదనలు వినిపిస్తూ.. ఎమ్మెల్సీ అభ్యర్థులను మార్పు చేస్తూ గత జనవరి 27న ప్రభుత్వం 12, 13 జీవోలను జారీ చేసిందన్నారు. వీటిని కొట్టేసి, తమనే ఎమ్మెల్సీలుగా నియమించేలా ఉత్తర్వులివ్వాలని పిటిషనర్లు కోరుతున్నారని చెప్పారు. కేబినెట్ సిఫార్సుల మేరకే కోదండరాం, ఖాన్ల పేర్లను గవర్నర్ ఆమోదించారన్నారు.

గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయ్యిందని చెప్పారు. గవర్నర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయ సమీక్షకు ఆస్కారం లేదన్నారు. గత సెప్టెంబర్‌లో దాసోజు, కుర్ర సత్యనారాయణ పేర్లను గవర్నర్ తిరస్కరించారన్నారు. గవర్నర్ తిరస్కరించినా ఆ పేర్లనే కేబినెట్ తిరిగి రికమండ్ చేసే అవకాశం ఉండి కూడా గత ప్రభుత్వం చేయలేదని అవినాశ్ వివరించారు. అనంతరం విచారణను ఈ నెల 14కి హైకోర్టు వాయిదా వేసింది.

# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య..

### ఏడాదిలో నాలుగో ఘటన

కోటా: రాజస్థాన్ లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. ఐఐటీ జేఈఈకి సిద్ధమవుతోన్న మరో విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు.ఆత్మహత్యల కట్టడికి చర్యలు చేపడుతున్నప్పటికీ.. ఈ ఏడాదిలో ఇది నాలుగో మరణం కావడం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..ఝార?ండ్‌కు చెందిన శుభ్ చౌధరీ.. గత రెండేళ్లుగా ఐఐటీ జేఈఈకి సిద్ధమవుతున్నాడు. నిన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షలో తన అంచనాకు తగ్గట్టుగా మార్కులు సాధించలేకపోయాడు. ఫలితాలు చూసుకున్న తర్వాత గదికి వచ్చేశాడు. ఈ రోజు ఉదయం సీలింగ్‌కు ఉరేసుకొని వేలాడుతున్న అతడి మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు శుభ్ కుటుంబానికి సమాచారం ఇచ్చారు. శవపరీక్ష తర్వాత పూర్తివివరాలు తెలుస్తాయని వెల్లడించారు.పారాగ్లైడింగ్ చేస్తూ జహీరాబాద్ వివాహిత మృతివివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా' లో.. ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు.

## మల్లికార్జున స్వామి దేవాలయంలో మాస సంక్రమణ



ఐనవోలు, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం మాస సంక్రమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హెూమం, గొల్లకేతమ్మ,
బలిజ మేడాలమ్మ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణం, ఒగ్గుపూజరులచే పెద్ద పట్నం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చ కులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ



వర్ధన్నపేట, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఉచిత సైకిళ్లు, పాఠశాలకు ఒక కంప్యూటర్, స్కానర్, ప్రింటర్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ తెలిపిన వివరాల మేరకు ఇతర గ్రామల నుంచి ప్రతీరోజు చదువుకోవడానికి నడిచి వస్తున్న విద్యార్థులకు స్మృతి ఆర్గానిక్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరక్టర్, సి.ఇ.ఓ ఈగ పురుషోత్తం ఉచితంగా 18 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలో 550 మంది ఉద్యోగులతో కంపెనీ స్థాపించిన ఆయన ఇల్లంద గ్రామానికి చెందిన వారు అన్నారు. విద్యార్థుల శ్రమను గుర్తించి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసిన వారికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. వారి వెంట ఇల్లంద గ్రామ కార్యదర్శి రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడిగడ్డపై సీబీఐ విచారణ అంటే ఎందుకు భయం?

- రాజకీయ లబ్ధి కోసమే తెరపైకి కృష్ణా, కాళేశ్వరం వివాదం
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటేస్తే మూసీలో వేసినట్టే
- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న ఆ రెండు పార్టీలు
- కేంద్ర పర్యాటకశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

వరంగల్: 'కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు, అవినీతిపై గత సీఎం కేసీఆర్ సీబీఐ దర్యాప్తునకు ముందుకు రాలేదు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా సీబీఐ దర్యాప్తు ఎందుకు కోరడం లేదో ముఖ్యమంత్రి చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే.. కాళేశ్వరంపై దర్యాప్తు చేయడానికి సీబీఐ సిద్ధంగా ఉందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందించడం లేదు. మేడిగడ్డపై సీబీఐ విచారణకు ఆ రెండు పార్టీలు ఎందుకు ముందుకు రావడం లేదో చెప్పాలి' అని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు.
మంగళవారం వరంగల్‌లో పార్టీపార్లమెంట్ కార్యాలయం ప్రారంభం, వేయిస్తంభాల ఆలయం కల్యాణ మంటపం పనులను పరిశీలించిన అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత నాటి బీఆర్ఎస్ సర్కారు,

ఎన్నికల తర్వాత నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉత్తరాలు పంపినా స్పందించలేదన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 21 మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని వార్తలు రాగానే.. మరుసటి రోజు 22న తాను కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాశానని, ఆ తర్వాతి రోజే భారత ప్రభుత్వ జలశక్తి శాఖ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి.. మేడిగడ్డకు పంపిందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## దేశ వ్యాప్త గ్రామీణ బంద్ కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



వర్ధన్నపేట, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): కేంద్ర బిజెపి కార్పొరేట్ , మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్త గ్రామీణ బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వర్ధన్నపేట ఎఫ్సిఐ గోదాంలో కార్మికులచేత సంయుక్త మోర్చా కిసాన్ మోర్చా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే.యం నాయకులు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరం చేసిందని అన్నారు. ఈ 10 సంవత్సరాల కాలంలో ఈ సంస్థల 100 వాటాలను తెగ నమ్మిందన్నారు. ఎన్ఎపి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నదని విమర్శించారు. మోడీ తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు పోరాడితే వాటిని ఉపసంహరించుకుంటున్నామని మోడీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఇవే చట్టాలు మరో రూపం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. ఢిల్లీ ఉద్యమ విరమణ సమయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులకు ఇచ్చిన హామీలను బిజెపి బుట్ట దాఖలు చేసిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయలేదు, కనీసం మద్దతు ధర హక్కు చట్టం, రుణ విమోచన చట్టం చేయలేదన్నారు. దేశ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందన్నారు. ప్రజల్లో మతోన్మాద విధానాలతో విభజన చేస్తూ, మత ఘర్షణలకు రెచ్చగొడుతుందన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకికవాదాన్ని తారుమారు చేస్తూ, తన మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయుటకు పూనుకుందని పేర్కొన్నారు.
మోడీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపడుతున్న బంద్, కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మైదం పాని, ఆరోగ్యం, జలగం సునీల్, భుజంగం, బిక్షపతి, రామకృష్ణ, వేణు తదితరులు ఉన్నారు.

## బోర్ వెల్ పనులు ప్రారంభించిన ఎంపీపీ



సంగెం, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): సంగెం మండల ప్రజా పరిషత్ నిధులతో సెర్ప్ కార్యాలయం, సంఘమేశ్వర శివాలయం, ఆరోగ్య ఉపకేంద్రంలో మంగళవారం ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి బోర్ పనులు ప్రారంభిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతో గ్రామాలలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు మౌళిక వసతులు ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, సొసైటీ డైరెక్టర్ పులి వీరస్వామి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కందకట్ల నరహరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రాజు, బిఆర్ఎస్ మండల నాయకులు కోడూరి సదయ్య, నాగార్జున శర్మ, మునుకుంట్ల కోటేశ్వర్, వుండీల మల్లికార్జున, మండల సమాఖ్య అధ్యక్షురాలు కల్యాణి, ఏపీఎం కిషన్, పంచాయితీ కార్యదర్శి రవీందర్, సిసిలు కుమారస్వామి, ఏలీయ, రాజయ్య, కృష్ణమూర్తి, సురేష్, కృష్ణ, సుజాత, విఓఏలు రామ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో విచారణ చేపట్టిన పోలీసులు

### - నేరస్తులను రిమాండ్ కు తరలింపు



పాలకుర్తి, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి మండలం నారాయణపురం గ్రామంలో భూ తగాదా విషయమై గుత్తి బిక్షపతిపై దాడికి పాల్పడిన ఘటన తెలిసిందే. మంగళవారం పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాధితుని తరుపు బంధువు జోగు సాయికుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పిర్యాదులో పేర్కొన్న నేరస్తులు మజ్జిగ యాదగిరి, తన కుమారుడు వీరస్వామిని అదుపులోకి తీసుకుని హత్యాయత్నం కేసులో విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో భాగంగా భూ తగాదా విషయంలో తండ్రి కొడుకులిద్దరూ గొడ్డలితో బిక్షపతిని చంపే ప్రయత్నం చేశారు. జరిగిన ఘటనలో గాయపడిన బిక్షపతిని చికిత్సా నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ మేరకు నేరస్తులు మజ్జిగ యాదగిరి, తన కుమారుడు వీరస్వామిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల ఇలాంటి హత్యా ప్రయత్నాలకు పాల్పడుతూ, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష వేయడంతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేయడం జరిగిందని హెచ్చరించారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి ప్రతిభను కనబరిచిన ఎస్సై సాయి ప్రసన్నకుమార్, కానిస్టేబుళ్లు రాజేందర్, నరేష్ లను సీఐ మహేందర్ రెడ్డి అభినందించారు.

## అతివేగంతో అదుపుతప్పి లారీ బోల్తా



రాయపర్తి, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం ప్రధాన రహదారిపై వ్యవసాయ మార్కెట్ సమీపంలో మంగళవారం అదుపుతప్పి లారీ బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుండి గుంటూరు వెళ్ళే పత్తి బేల లోడులారీ అతివేగంగా ప్రయాణిస్తూ అదుపుతప్పి బోల్తా కొట్టిందని తెలిపారు. జరిగిన ఘటనలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. చికిత్సా నిమిత్తం క్షతగాత్రున్ని 108 ద్వారా ఎంజీఎం హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

## ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




రాయపర్తి, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం నూతన ఎస్సైగా వడ్డే సందీప్ కుమార్ భాద్యతలు చేపట్టారు. మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. అనంతరం శాలువాతో వారిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,
సజ్జన్, గుడెల్లి శ్రీను, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి తదితరులు ఉన్నారు.

# వేయిస్తంభాల గుడి కళ్యాణ మండపం పనులు పూర్తయ్యాయి

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): వేయి స్తంబాల గుడిలో చేపట్టిన కళ్యాణ మండపం పనులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండలోని కాకతీయుల కాలం నాటి రుద్రేశ్వర స్వామివారి వేయిస్తంభాల గుడి కల్యాణ మండపం పనులు పూర్తయ్యాయని తెలిపారు. పేరుగాంచిన పురాతన దేవాలయంలో కొన్ని స్తంభాలను కొత్తగా నిర్మించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి చివరి వారంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి మండపాన్ని భక్తులకు అంకితం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒకటైన రామప్ప దేవాలయాన్ని 60 కోట్ల రూపాయలతో పర్యాటకులకు వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దేవాలయంలో ధ్వంసమైన భాగాల్లో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా నిర్మితమవ ుతోందన్నారు. వరంగల్ పోర్టుకు నూతన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో పరిసర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లు, బోట్లు ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి అందించామని తెలిపారు. ములుగులో సమ్మక్క సారక్క గిరిజన యూని వర్సిటీ మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభం చేయనున్నారని అన్నారు. తాత్కాలి కంగా విశ్వవిద్యాలయాన్ని ప్రారం భించి, ఈ సంవత్సరం కోర్సులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మక్క సారక్క జాతరలో ట్రైబల్ కు సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద జాతర అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున సమ్మక్క సారక్క జాతరలో భక్తుల



సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను ఇబ్బంది పెట్టాలని చూస్తే...

## – కేంద్రానికి టికాయత్ వార్నింగ్



దిల్లీ: తమ డిమాండ్ల పరిష్కారం కోసం దిల్లీ బయలుదేరిన రైతులకు సమస్యలు సృష్టిస్తే.. చూస్తూ ఉండిపోమని భారతీయ కిసాన్ యూనియన్‌చీఫ్ రాకేశ్ టికాయత్ హెచ్చరించారు.'దేశంలో అనేక రైతు సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానిది ఒక్కో సమస్య. ఆ సమస్యల పరిష్కారం నిమిత్తం దిల్లీ బయలుదేరిన రైతులకు ఇబ్బందులు సృష్టించొద్దు. మేం వారికి దూరంగా లేము. అవసరమైతే వారికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం' అని టికాయత్ మీడియాతో మాట్లాడారు.

గతంలో కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలను వ్యతిరేకిస్తూ 2020–21లో అన్నదాతలు చేపట్టిన నిరసనలో రాకేశ్ కీలకపాత్ర పోషించారు. పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం రూపకల్పన, 2020 ఆందోళనల్లో పెట్టిన కేసుల కొట్టివేత వంటి డిమాండ్లతో తాజాగా 'దిల్లీ చలో' పేరిట భారీ మార్చ్ తలపెట్టిన రైతులకు తన మద్దతు ఉంటుందని చెప్పారు. అయితే పంజాబ్, హరియాణాల మధ్య ఉన్న శంభు సరిహద్ద వద్ద నిరసనకారుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలోనే టికాయత్ వార్నింగ్ వచ్చింది. ఇదిలాఉండగా.. రైతుల సమస్యల పరిష్కారం కోసం వారితో ప్రభుత్వం చర్చలు జరపాలని బీకేయూ జాతీయ అధ్యక్షుడు నరేశ్ టికాయత్ కోరారు.'6 నెలలకు సరిపడా ఆహారం, డీజిల్': సుదీర్ఘ నిరసనకు సిద్ధమైన కర్షకులుభారతీయ కిసాన్ యూనియన్.. ఉత్తర్‌ప్రదేశ్ కేంద్రంగా నడుస్తోన్న రైతుసంఘం. దీని వ్యవస్థాపకుల్లో మాజీ ప్రధాని చౌధరి చరణ్ సింగ్ కూడా ఒకరు. ఆయనకు ఇటీవల కేంద్రం ప్రభుత్వం 'భారతరత్న' పురస్కారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి.

-7వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు

-భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్



కర్నూలు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి,15వ తేదీన కర్నూలు రాక సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి సి.హెచ్.విజయరావు,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మంగళవారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహామునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరు అవుతున్న సందర్భంగా కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలను ,ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ ఒకరు,4గురు డిఎస్పీలు, 16మంది సిఐలు,17మంది ఎస్సైలు,63 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు,130మంది కానిస్టేబుళ్ళు , 18మంది మహిళా పోలీసులు,70 మంది హెూంగార్డులు,మరియు ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ ఒకరు,5మంది డిఎస్పీలు,9మంది సిఐలు,30మంది ఎస్సైలు,50మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు,110 మంది కానిస్టేబుళ్ళు,18 మంది మహిళా పోలీసులు,50మంది హెూంగారులు,3 స్పెషల్ పార్టీలు,97మంది ఎఆర్ పోలీసులు బందోబస్తు విధులలో పాల్గొంటారు.హెలిప్యాడ్,వాహనాల పార్కింగ్,తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని,ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి వచ్చే ముఖ్యమైన రహదారులను,రూట్ బందోబస్తులను పరిశీలించారు.పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు,సలహాలను చేశారు.ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు,కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్,ట్రైనీ డిఎస్పీ భావన,సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి,శంకరయ్య,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం,

-బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం లో కందుల విగ్నేష్



మార్కాపురం తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కందుల విగ్నేష్ రెడ్డి తెలిపారు. కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండలం పిచ్చిగుంట్లపల్లి గ్రామం లో "భవిష్యత్తుకు గ్యారంటీ"కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామం మహిళలు పెద్ద ఎత్తున హరతులు, పూలదండలు, శాలువాలతో "బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ" కార్యక్రమం కు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విగ్నేష్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు.నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ కోర్సు వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో ఎన్నో రకాల ప్రయోజనాలు.



డోన్ (
పట్టణంలోని పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 10వ తరగతి ఎలక్ట్రానిక్ ఒకేషనల్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఒకేషనల్ కోర్సు వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయన్నారు. నేటి సమాజంలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరగడం వల్ల, వాటి గురించి విద్యార్థులకు వొకేషనల్ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు నిత్యజీవితంలో అనేక సమస్యల్ని పరిష్కరించుకోవడానికివీలవుతుందన్నారు.ఈకార్యక్రవ ంలోవొకేషనల్ఎక్స్టర్నల్ ల్యాబ్ ఎగ్జామినర్ (అసెసార్) గా హారూన్ ఖాన్ మరియు వొకేషనల్ ట్రైనర్ మహేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో జ్యోతిర్లింగాల ప్రతిష్టకు సర్వం సిద్ధం

శ్రీ స్వామి పరిపూర్ణానంద చేతుల మీదుగా బుధవారం ఉదయం 10:58 ప్రతిష్ట



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 13: ఈనెల 14వ తేదీ జగ్గంపేట మండలం ఇర్రిపాక శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం ఏర్పాటు చేయనున్న ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట మహెూత్సవం 14వ తేదీ బుధవారం 10:58 నిమిషాలకు కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతులు స్వామి పరిపూర్ణానంద స్వామి చేతుల మీదుగా జరుగుతుంది. 13వ తేదీ మంగళవారం ఆదివాస కార్యక్రమంలో భాగంగా ఉదయం గోపూజ, మండప పూజలు మధ్యాహ్నం హెూమం, దాన్యాధివాసం, పుష్పాదివాసం, శయాదివాసం వంటి పూజలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ దేశంలోని 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను ఇర్రిపాకలో ప్రతిష్టిస్తున్నామని కావున భక్తులందరూ ఉదయం ఎనిమిది గంటలకు ఇర్రిపాక చేరుకోవాలని లేదంటే ట్రాఫిక్ లో చిక్కుకుపోయి ముహూర్తం టైం కు చేరుకోలేదని గమనించుకోగలరని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని కృపకు పాత్రులవుతారని కోరుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో

# రైతాంగాన్ని ఆదుకోవడంలో బిజెపి ప్రభు త్వం విఫలం

-అంబానీ,ఆదానిలకు ఊడిగం చేస్తున్న మో డీ.

-16న గ్రామీణ బంద్ కు సిపిఐ సంపూర్ణ మ ద్దతు .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ.



పత్తి కొండ: రైతాంగాన్ని ఆదుకో వడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృ ష్ణ విమర్శించారు.మంగళవారం పత్తికొండ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య సిపిఐ పత్తికొండ మండ ల కార్యదర్శి డి రాజా సాహెబ్ తో కలిసి వి లేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యా రన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థ లను అంబానీ,ఆదానీలకు అప్పనంగా అ ప్పగిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు న్నారన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.పంట పె ట్టుబడికి రైతులు తీసుకున్న బ్యాంకు రు ణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాం డ్ చేశారు.డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సి ఫారసులను అమలు చేయాలన్నారు.సీఎం జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటు ప డిందన్నారు.జగన్మోహన్ రెడ్డి 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో వైసిపి గెలుస్తుందని ప్ర గల్భాలు పలుకుతూ మంత్రులు, ఎమ్మెల్యే లు,పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గ, పార్ల మెంట్ స్థానాలను మార్పులు చేయడాన్ని తప్పుపట్టారు.మోడీ,జగన్ మోహన్ రెడ్డి దురహంకార పాలనకు చరమగీతం పాడా లన్నారు.కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 16న తలపెట్టిన గ్రామీణ బంద్ కు సిపిఐ సంపూ ర్ణ సహకారం అందిస్తుందని,గ్రామీణ రైతు లు,వ్యవసాయ కూలీలు,పట్టణ కార్మిక, కర్ష కులు,మహిళలు,విద్యార్థి,యువజన సం ఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ స మావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప,, పట్ట ణ కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద వీర న్న, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి నియోజక అధ్యక్షు లు పెద్దయ్య సిపిఐ జిల్లా సమితి ఎం కార న్న ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య సభ్యులు పాల్గొన్నారు.



తూర్పు గోదావరి జిల్లా..కోరుకొండ మండలం..
ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి కోరుకొండ యూనిట్ ఏపీ జేఏసీ అధ్యక్షులు చొల్లంగి త్రినాద్ సూర్య కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశానకి ఏపీ జెఎసి రాష్ట్ర కమిటీ నాయుకులు డి. వి వేణు మాధవ్, రాజమండ్రి యూనిట్ ఉపాధ్యాక్షులు ఎం.మాధవ రావు హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి నాల్గున్నరా కాలంలో ఉద్యోగులకు న్యాయం చేసింది ఏమీలేదన్నారు.. ఉద్యోగ సమస్యలు తీరాలంటే ఆందోళన బాట తప్పదన్నారు..14 వ తేదీ నుండి తమ తమ కార్యాలయాల వద్ద ప్రభుత్వానకి నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసనలు తెలపాలని ,15,16 వ తేదీలో భోజన విరామ సమయంలో నిరసనలు ,17 వ తేదీనా బ్యారీ ర్యాలీ ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ప్రభుత్వానకి మన సమస్యలు తెలిసే విధంగా ఏపీజేఏసీ పిలుపును జయప్రదం చెయ్యాలని కోరారు..ఈ కార్యక్రమంలో %జ.ఎ%.విజయకృష్ణ, యుటిఎఫ్ నాయకులు మోహన్, పిఆర్టియు నాయకులు నాగేశ్వరరావు,ఝాన్సీ, ఏపీ జెఎసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మతోన్మాద బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలి

**- కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం**



పాలకుర్తి, ఫిబ్రవరి 13(జర్నలిస్ట్ వార్త): మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని కరపత్రం ఆవిష్కరణ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమసత్యం మాట్లాడుతూ కేంద్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులపై ధరలు పెంచి, ఇబ్బందుల గురి చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే, రోడ్లు, విమానాలు, సహజ వాయువులు బొగ్గు, మైనింగ్, ఓడరేవులు, ఎల్ఐసి, టెలికాం ఇంకా అనేక ప్రభుత్వ రంగాలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి, రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేశారని తెలిపారు. ఒక్కసారిగా రైతంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం కాలం పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం చేసిన సంగతి తెలిసిందే అన్నారు. పోరాడిన రైతాంగం మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి తిప్పి కొట్టారని పేర్కొన్నారు. కార్మిక రంగాన్ని దెబ్బతీసి, కార్మికుల హక్కులను కాలరాస్తూ, స్వాతంత్ర్యానికి ముందు కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను, 47 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులతో వెట్టిచాకిరి చేయించే విధంగా ఉన్నటువంటి 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ నిధులను తగ్గిస్తుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానాల వల్ల దేశం150 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయి దివాలా తీసిందన్నారు. బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను ఆలంబిస్తూ, వాటి నుండి ప్రజల దృష్టి దారి మళ్లించేందుకు ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టించి, మత విద్వేషాలు రెచ్చగొట్టి, మతోన్మాదాన్ని ప్రోత్సహించి, మూడోసారి అధికారంలోకి రావాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బీజేపీ అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి, తద్వారా దేశ రాజ్యాంగాన్ని, లౌకిక వాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఒగ్గుల లక్ష్మణ్, సోమసాయి, ఎం అశోక్, డి అశోక్, కే మహేందర్, ఎం రజిత, ఎం ప్రశాంత్, సిహెచ్ యాదమ్మ, ఎం రజిత, పి అనిల్, ఏ సోమయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దేవరకొండపై పీవీ సింధు ఇంట్రెస్టింగ్ కామెంట్స్.. అలా అనేసిందేటి?





విజయ్ దేవరకొండ సినిమాలపై భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. విజయ్ నటించిన సినిమాల్లో కొన్ని తనకు నచ్చలేదని చెప్పింది.
అయితే నచ్చని సినిమాలు ఏంటనేది మాత్రం రివీల్ చేయలేదు. తాజాగా ఓ యూట్యూబ్ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సింధు ఈ వ్యాఖ్యలు చేసింది. అలాగే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అంటే తనకు క్రష్ అని మరోసారి వెల్లడించింది. అతని సినిమాలన్నీ చూశానని.. డైరెక్టగా కలిసే అవకాశం మాత్రం రాలేదని చెప్పింది.

'బ్యాడ్మింటన్ వల్ల ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి సినిమాలు చూస్తాను. ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్‌ల యాక్టింగ్ నాకు చాలా ఇష్టం.విజయ్ దేవరకొండ సినిమాలు చూశాను కానీ కొన్ని నాకు అంతగా నచ్చలేదు. ఆ పేర్లు చెబితే కాంట్రవర్సీ అవుతుంది. నాకు నచ్చని సినిమాలు వేరే వాళ్లకు నచ్చొచ్చు. ఒక్కొక్కరి ఒక్కో అభిప్రాయం ఉంటుంది. ఏ హీరో అయినా సక్సెస్ అవుతుందనే నమ్మకంతోనే సినిమా చేస్తారు. వాళ్లపై కూడా ఒత్తిడి ఉంటుంది. సినిమా హిట్ అవుతుందో..ఫ్లాఫ్ అవుతుందో తెలియదు.కానీ నెలల తరబడి షూటింగ్ చేస్తారు. వాళ్ల కష్టాన్ని తక్కువ చేసి మాట్లాడకూడదు'అని సింధు చెప్పుకొచ్చింది.
ఇకపోతే గతంలో సింధు సినిమాల్లోకి వస్తుందనే ప్రచారం జరిగింది. అయితే అందులో నిజం లేదని సింధు కొట్టిపారేసింది. నటించాలనే ఆలోచన తనకు లేదని.. ప్రస్తుతం తన ఫోకస్ అంతా ఆటపైనే ఉందని చెప్పింది. భవిష్యత్తులో సినిమాల విషయంలో తన నిర్ణయం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేనని వెల్లడించింది. తన బయోపిక్ తీస్తే.. అందులో బ్యాడ్మింటన్ తెలిసిన దీపికా పదుకొణె లాంటి హీరోయిన్ నటిస్తే బాగుంటందని సింధు అభిప్రాయపడింది.

# హీరోయిన్ తో పెళ్లి.. ఎంత డబ్బు కావాలన్నా ఇస్తా

సోషల్ మీడియా వలన ఎన్ని లాభాలు ఉన్నాయో.. అంతకు మించిన నష్టాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా సెలబ్రిటీల గురించి రూమర్స్ అయితే మాములుగా ఉండవు.ఒక హీరో, హీరోయిన్ నవ్వుతూ ఒక ఫంక్షన్ లో కనిపించరు అంటే.. వారి మధ్య ప్రేమ ఉందని చెప్పుకొచ్చేస్తున్నారు. ఇక ఇద్దరు ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే వెకేషన్ కు వెళ్లినట్లు.. టెంపుల్ లో కనిపిస్తే త్వరలోనే పెళ్లి చేసుకుంటున్నారు అని రాసుకొచ్చేస్తున్నారు. ఇలా ఎంతోమంది జంటలు సోషల్ మీడియాలో వచ్చే రూమర్స్ కు బలి అవుతున్నారు. అయితే ఆ రూమర్స్ కు కొంతమంది చెక్ పెడతారు.. కొంతమంది లైట్ తీసుకుంటారు. అయిది ఇంకొంతమంది ఘాటుగా సమాధానం చెప్తారు.

తాజాగా మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ కూడా అలాగే ఇచ్చి పడేశాడు.

మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ గురించి తెలుగువారికి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తెలుగులో జనతా గ్యారేజ్, భాగమతి, యశోద వంటి సినిమాల్లో నటించి మెప్పించాడు. ఇక ఒక మైనర్ బాలికను అత్యాచారం చేశాడనే ఆరోపణలు ఎదురవడంతో అతనిపై కేసు నమోదు అవ్వడం, కోర్టులో కేసు నడుస్తూ ఉండడం వలన మరింత ఫేమస్ అయ్యాడు. ఇక గత కొన్ని రోజుల నుంచి ఉన్ని.. హీరోయిన్ మరియు క్యారెక్టర్ ఆరిస్ట్ అయిన అనుశ్రీ తో ప్రేమలో ఉన్నాడనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ మధ్య ఒక ఈవెంట్ లో వీరు జంటగా కనిపించడంతో.. వీరిద్దరూ




డేటింగ్ లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. ఇక ఈ వార్తలపై ఉన్ని ముకుందన్ ఘాటుగానే స్పందించాడు. ఈ న్యూస్ రాసిన **వ్యక్తిపై డైరెక్ట్ గా మండిపడ్డాడు. " ఇలాంటి ఫేక్ న్యూస్ ప్రచారం చేయకుండా ఆపడానికి నీకెంత డబ్బివ్వాలో చెప్పు.." అంటూ ఫైర్ అయ్యాడు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ గా మారింది.**



# దయచేసి రక్షణ కల్పించండి..

## పోలీసులను ఆశ్రయించిన హాట్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్

బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ గురించి రోజుకొక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి. జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సుఖేష్ చంద్రశేఖర్‌తో స్నేహం కారణంగా ఇబ్బందుల్లో పడింది.వందల కోట్ల రూపాయల మోసం కేసులో సుకేష్ జైలుకెళ్లిన విషయం తెలిసిందే. అక్కడి నుంచి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కి లేఖలు రాస్తూ వస్తున్నాడు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ అతని ప్రవర్తనతో విసిగిపోయింది. దీంతో సుకేష్ చంద్రశేఖర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను సుకేష్ బెదిరిస్తున్నాడని. కాబట్టి తనకు రక్షణ కల్పించాలని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందించింది. జాక్వెలిన్ క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ పోలీస్ కమిషనర్‌కు లేఖ కూడా రాసింది. తనకు భద్రత కావాలని.. సుఖేష్ నన్ను బెదిరిస్తున్నాడు. పోలీసులు ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి కేసు దర్యాప్తునకు ఆదేశించినట్లు సమాచారంసుకేష్ చంద్రశేఖర్ నుంచి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ చాలా ఖరీదైన బహుమతులు అందుకున్నట్లు ఆరోపణలువచ్చాయి.ఇద్దరూఒకరినొకరుప్రేవి ంచుకుంటున్నారని కూడా అంటున్నారు. అందుకు నిదర్శనంగా జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సుఖేష్ చంద్రశేఖర్ సన్నిహితంగా ఉన్న ఫోటోలు వైరల్ అయ్యాయి. మనీలాండరింగ్ కేసు ఛార్జిషీటులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ పేరు కూడా ఉంది.



# ఫైటర్' వసూళ్లు...

## ఊహించలేదన్న హృతిక్ రోషన్

హృతిక్ రోషన్ కథానాయకుడిగా సిద్ధార్థ్ ఆనంద్ రూపొందించిన చిత్రం 'ఫైటర్'. 'వార్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కావడంతో ప్రేక్షకుల్ని ఆకర్షించింది.
రూ.250 కోట్ల భారీ బడ్జెట్‌తో దీనిని తెరకెక్కించారు. ఇది గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైంది. మొదటి రోజు రూ.24.60 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన ఈ సినిమాకు మిశ్రమ స్పందన రావడంతో తొలినాళ్లలో బాక్సాఫీస్ వద్ద ఒడుదొడుకులు ఎదుర్కొంది. నెమ్మదిగా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని, ప్రస్తుతం మంచి వసూళ్లను రాబడుతోంది. ఇప్పటివరకూ రూ.337 కోట్ల వసూళ్లు రాబట్టిందని ట్రేడ్ వర్గాల సమాచారం. దీనిపై స్పందించిన హృతిక్ రోషన్ " ఇంత మంచి విజయం సాధి స్తుందని ఊహించలేదు. ఈ సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉంది" అని తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు.హృతిక్ రోషన్, దీపికా పదుకొణె ప్రధాన పాత్రల్లో 'ఫైటర్' తెరకెక్కింది. భారతీయ వైమానిక దళం నేపథ్యంలో సాగే యాక్షన్ చిత్రంగా దీనిని రూపొందించారు. పలువురు సినీ, క్రీడా ప్రముఖుల ప్రశంసలు అందుకుంది. మరోవైపు హృతిక్ రోషన్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న 'వార్ 2'లో నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# ఇలాంటి వార్తలను ప్రోత్సహించకండి



మహేశ్ బాబు హీరోగా దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కించిన మూడో చిత్రం 'గుంటూరు కారం' . సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవల ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్' లోకి వచ్చింది. అందులోని పలు డైలాగ్స్, పాటల క్లిప్పింగ్స్‌ను అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఆనందిస్తున్నారు. మరోవైపు, కొన్ని సినీ వెబ్ పోర్టల్స్.. ఈ సినిమాలోని ఓ పాట కోసం చిత్రబృందం ముందుగా వ్యాఖ్యాత, నటి రష్మిని సంప్రదించిందని, ఆమె నటించేందుకు తిరస్కరించారని పోస్ట్‌లు పెట్టాయి. ఆ వార్తలపై రష్మిస్పందించారు. ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా వాటిని ఖండించారు. ఆ మూవీ టీమ్ అసలు తనను సంప్రదించలేదన్నారు. ఇలాంటి ఫేక్ న్యూస్ తనపై నెగిటివిటీని తీసుకొచ్చే అవకాశముందని, వాటిని ప్రోత్సహించవద్దని విజ్ఞప్తి చేశారు. సదరు పోర్టల్స్ చెప్పిన పాట మరేదో కాదు.. 'కుర్చీ మడతపెట్టి' ఈ ఎనర్జిటిక్ సాంగ్‌లో నటించిన పూర్ణను రష్మి ప్రశంసించారు. ఆమె తప్ప ఇంకెవరూ అంత బాగా చేయలేరని కితాబిచ్చారు. ఈ ప్రత్యేక గీతంలో 'రాజమండ్రి రాగ మంజరి..', 'ఏం రసిక రాజువో మరి' లైన్స్‌కు పూర్ణ, మిగిలిన పోర్షన్‌కు మహేశ్‌బాబు– శ్రీలీల డ్యాన్స్ చేసి ప్రేక్షకుల్ని అలరించారు. 'అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్– త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, జయరామ్, రమ్యకృష్ణ, ప్రకాశ్‌రాజ్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించారు. మహేశ్.. రమణ పాత్రలో అభిమానుల్ని అలరించారు.